www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – III

## TENTH SOCIAL STUDIES MODEL PAPER

## PAPER – II (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: ప్రశ్నపత్రం (A & B) చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

### సెక్షన్ – I

సూచన: కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి. **4 × 1 = 4**

**1.** హిందీ వ్యతిరేక ఉద్యమం ఎందుకు ప్రారంభమైంది?

**2.** సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలను రెండిటిని రాయండి.

**3** సమాచారం అని దేన్ని అంటారు?

**4.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఏవైనా రెండు సంక్షేమ కార్యకలాపాలను తెలపండి.

### సెక్షన్ — II

సూచన: కింది అయిదు ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి. **5 × 2 = 10**

**5.** వర్సైల్స్ ఒప్పందంలో జరిగిన అంశాలను రాయండి.

**6.** రెండు ప్రపంచ యుద్ధాల వల్ల ప్రపంచం అనేక రకాలుగా నష్టపోయింది. ఒక వేళ మూడో ప్రపంచ యుద్ధం సంభవిస్తే జరిగే నష్టాలను అంచనా వేయండి.

**7.** కింది గ్రాఫ్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి.




**అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు**

ప్రశ్నలు:

ఎ) ఏ దేశం వద్ద అణ్వాయుధ నిల్వలు ఎక్కువగా ఉన్నాయి?

బి) ప్రపంచంలో కొన్ని దేశాలు అణ్వాయుధ నిల్వలను ఎక్కువగా పెంచుతున్నాయి. ఎందుకు?

www.eenadupratibha.net

**8.** కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్రశ్నలు:

ఎ) నర్మదానదికి ఉత్తరాన, దక్షిణాన ఉన్న రాష్ట్రాలేవి?

బి) నర్మదానదిపై ఆనకట్ట నిర్మాణాన్ని ఎందుకు వ్యతిరేకించారు?

**9.** కింది గ్రాఫ్‌లను పరిశీలించి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

**1952, 1962 ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు గెలుచుకున్న స్థానాలు**




ప్రశ్నలు:

ఎ) 1952, 1962 సంవత్సరాల్లో ఏ పార్టీ అధికార పగ్గాలు చేపట్టింది? ఎందుకు?

బి) 1952, 1962 సంవత్సరాల్లో రెండు, మూడు స్థానాల్లో ఉన్న పార్టీలేవి?

## సెక్షన్ – III

**సూచనలు: i)** కింది వాటిలో నాలుగు ప్రశ్నలకు **8 – 10** వాక్యాల్లో సమాధానాలు రాయండి. **4 × 4 = 16**

**ii)** ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం ఉంది.

**10.** భారతదేశ విభజనకు దారితీసిన వివిధ కారణాలు రాయండి.

**(లేదా)**

భారతదేశ సమాఖ్య వ్యవస్థ గురించి వివరించండి.

**11.** 1991లో వి.పి. సింగ్ ప్రభుత్వం పడిపోయినప్పుడు భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. అప్పులను తిరిగి కట్టేందుకు, దిగుమతులకు చెల్లించేందుకు ఉపయోగించే విదేశీ మారక నిల్వలు దాదాపుగా అడుగంటాయి. అంటే వెంటనే కొత్త అప్పు దొరికితే తప్పించి పాత బకాయిల కిస్తీలను సకాలంలో కట్టలేని పరిస్థితిలో భారతదేశం ఉంది. 1992లో పి.వి నరసింహరావు నేతృత్వంలో ఏర్పడిన కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంక్షోభాన్ని అధిగమించడానికి అంతర్జాతీయ ద్రవ్యనిధితో సంప్రదింపులు నిర్వహించింది. ఇందుకు అది కొన్ని తీవ్రమైన షరతులను విధిస్తూ (వీటిని "వ్యవస్థాగత మార్పుల కార్యక్రమం" అంటారు) భారతదేశం సరళీకృత ఆర్థిక విధానాన్ని అవలంబించేలా చేసింది.

భారతదేశంలో సరళీకృత ఆర్థిక విధానాల వల్ల చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. వ్యాఖ్యానించండి.

**(లేదా)**

తీవ్ర మాంద్యానికి సంబంధించిన కారణాల గురించి భిన్న వాదనలు ఉన్నాయి. వాటిలో దేంతో మీరు ఏకీభవిస్తారు? మీ అభిప్రాయాలను తెలపండి.

**12.** చైనా, వియత్నాం ఉద్యమాల్లో పాఠశాల విద్య పాత్ర ఏమిటి?

**(లేదా)**

ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి ఐక్యరాజ్య సమితి చేసిన కృషిని ప్రశంసించండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

**13.** కింది ఇచ్చిన వాటిని ప్రపంచ పటంలో గుర్తించండి.

1) ఐక్య రాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఉన్న నగరం

2) కైరో రాజధానిగా ఉన్న దేశం

3) టర్కీకి ఉత్తరాన ఉన్న సముద్రం

4) భారతదేశ రాజధాని నగరం

జ:




www.eenadupratibha.net

www.eenadupratibha.net

**(లేదా)**

1) నేపాల్

2) హంగరీ

3) టర్కీ

4) కాంగో

జ:




www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | **పార్టు – B** | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో **A, B, C, D** లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

★ కింది పట్టికను పరిశీలించి **14, 15, 16, 17** ప్రశ్నలకు జవాబులను రాయండి.

| | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యాంగ ప్రకటన | నవంబరు 9, 1918 |
| హిట్లర్ జర్మనీకి ఛాన్సెలర్ కావడం | జనవరి 30, 1933 |
| పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం, రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబరు 1, 1939 |
| యు.ఎస్.ఎస్.ఆర్. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండో ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబరు 8, 1941 |
| సోవియట్ సేనలు జౌష్‌విడ్జ్‌కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |

**14.** వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటించిన దేశం

A) జర్మనీ B) ఇటలీ C) రష్యా D) చైనా

**15.** యూదులపై సామూహిక హత్యాకాండ చేసినవారు

A) ఫాసిస్టులు B) నాజీలు C) సోవియట్లు D) యుద్ధ ప్రభువులు

**16.** రెండో ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం

A) రష్యాపై జర్మనీ దండెత్తడం B) యూదులపై సామూహిక హత్యాకాండ చేయడం

C) పోలెండ్‌పై జర్మనీ దండెత్తడం D) ఏదీకాదు

**17.** రెండో ప్రపంచ యుద్ధంలో అణుబాంబు ప్రయోగించిన ప్రాంతాలు

A) హిరోషిమా B) నాగసాకి C) ఎ, బి D) ఏదీకాదు

**18.** దేశ విభజన జరిగిన నాటి నుంచి నేటి వరకు సమస్యాత్మకంగా ఉన్న సంస్థానం

A) జునాఘడ్ B) హైదరాబాద్ C) బొబ్బిలి D) కశ్మీర్

**19.** వియత్నాం విషయంలో అమెరికా ప్రజలు తమ ప్రభుత్వాన్ని విమర్శించడానికి కారణం

A) వియత్నాంకు సహాయం చేసినందుకు

B) తనకు సంబంధం లేని యుద్ధంలో జోక్యం చేసుకున్నందుకు

C) అమెరికా ఓడిపోయినందుకు

D) రసాయనిక ఆయుధాలు ఉపయోగిచినందుకు



www.eenadupratibha.net

**20.** మొదటి, రెండో పంచవర్ష ప్రణాళికల్లో ఏ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు?

A) వ్యవసాయం, పరిశ్రమలు

B) స్వయం సమృద్ధి, పరిశ్రమలు

C) పరిశ్రమలు, పేదరిక నిర్మూలన

D) స్వయం సమృద్ధి, పేదరిక నిర్మూలన

**21.** మద్రాసు ప్రెసిడెన్సీలో ఏ భాషలు మాట్లాడేవారు ఉండేవారు?

A) తమిళం, మళయాళం　　B) కన్నడ, తెలుగు

C) గోండి, ఒడియా　　D) అన్నీ

**22.** మొరార్జీ దేశాయ్, చరణ్‌సింగ్, ఇందిరా గాంధీ ప్రధాన మంత్రులుగా ఉన్నప్పుడు మూడు ప్రభుత్వాల్లో పనిచేసిన ఆరో లోక్‌సభ స్పీకర్

A) డాక్టర్. బాబూ రాజేంద్రప్రసాద్　　B) డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్

C) నీలం సంజీవరెడ్డి　　D) డాక్టర్. బి.ఆర్. అంబేడ్కర్

**23.** కిందివాటిలో తప్పుగా ఉన్నదాన్ని గుర్తించండి.

A) పంచశీల – మహాత్మా గాంధీ

B) గరీబీ హఠావో – ఇందిరా గాంధీ

C) టెలికాం విప్లవం – రాజీవ్ గాంధీ

D) సరళీకృత ఆర్థిక విధానం – పి.వి. నరసింహారావు

**24.** 'సారే జహాఁసె అచ్ఛా' గేయ రచయిత

A) మహ్మద్ అలీ జిన్నా　　B) మహ్మద్ ఇక్బాల్

C) రెహ్మత్ అలీ　　D) ఎవరూ కాదు

**25.** సమాచారం కావాలనే విన్నపాన్ని ఈ భాషలోనే రాయాలి

A) రాష్ట్ర అధికార భాష　　B) హిందీ

C) ఇంగ్లిష్　　D) ఈ మూడింటిలో ఏ భాషైనా

**26.** 'క్విట్ ఇండియా' (1942) అంటే?

A) భారతదేశం రండి　　B) భారతదేశం వదలి వెళ్లండి

C) భారతదేశంలో ఎక్కువ కాలం ఉండొద్దు　　D) మా దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వండి

**27.** అమెరికాలో పౌరహక్కుల పోరాటం జరిగిన సంవత్సరం

A) 1960　　B) 1961　　C) 1962　　D) 1963

**28.** 'రెండో ప్రపంచ యుద్ధం వల్ల మనం ప్రపంచంలో కెల్లా శక్తిమంతమైన దేశంగా ఆవిర్భవించాం' అన్న అమెరికా అధ్యక్షుడు

A) జార్జి వాషింగ్‌టన్　　B) రూజ్‌వెల్ట్

C) ఉడ్రోవిల్సన్　　D) హారీ ఎస్. ట్రూమన్

**29.** రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు

A) డాక్టర్. బాబూ రాజేంద్రప్రసాద్　　B) డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్

C) డాక్టర్. బి.ఆర్. అంబేడ్కర్　　D) గోపాలకృష్ణ గోఖలే

www.eenadupratibha.net

**30.** సైలెంట్ వ్యాలీ (నిశ్శబ్ద లోయ) ఏ రాష్ట్రంలో ఉంది?

A) తమిళనాడు B) కేరళ C) ఆంధ్రప్రదేశ్ D) మేఘాలయ

**31.** మొదటి ప్రపంచ యుద్ధానంతరం జరిగిన సంధి

A) వర్సయిల్స్ సంధి B) పారిస్ సంధి

C) ప్రేగ్ సంధి D) ఫ్రాంక్‌ఫర్ట్ సంధి

**32.** ఎన్టీఆర్ రాజకీయాల్లో ప్రాముఖ్యత ఉన్న అంశం

A) సినీ హీరోగా ఉన్న నేపథ్యం B) రాష్ట్ర ఆత్మగౌరవం కోసం పోరాటం

C) పేదలకు జనాకర్షక సంక్షేమ పథకాలు D) అన్నీ

## పార్టు - B

## జవాబులు

**14-A; 15-B; 16-C; 17-C; 18-D; 19-B; 20-A; 21-D; 22-C; 23-A; 24-B; 25-D; 26-B; 27-A; 28-D; 29-C; 30-B; 31-A; 32-D.**

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net